కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 1: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఉప ఎన్నికల కౌంటింగ్‌కు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్ తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని బాలుర జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జూన్ 2న ఆదివారం ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6.30గంటలకు కౌంటింగ్ కేంద్రంలో రిపోర్టు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 7.30 గంటలకు స్ట్రాంగ్ రూమ్ తెరిచి, బ్యాలెట్ బాక్స్‌లు తీసుకువస్తారని, ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ కోసం ఐదు టేబుళ్లను ఏర్పాటు చేశామని, ప్రాధాన్యత ప్రకారం లెక్కిస్తారని తెలిపారు. ఏ అభ్యర్థికి కోటాకు కావలసిన ఓట్లు రానట్లయితే ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టి, తదుపరి ప్రాధాన్యత క్రమంలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

మరికల్, జూన్ 1: యువత క్రీడాల్లో రాణించాలని నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు సమావేశంలోఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసక్తి ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని, ముఖ్యంగా చదువు, ఉద్యోగావకాశాలను వదులుకోవద్దని సూచించారు. ఎంపీఎల్‌ను ఏర్పాటు చేసి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, క్రీడామైదానం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రికెట్ పోటీలో విజేత జట్టు మరికల్ వారియర్స్‌కు ట్రోఫీతో పాటు రూ.40వేల నగదు, అమరేశ్వర టీం నారాయణపేటకు ద్వితీయ బహుమతిగా ట్రోఫి రూ.30వేల నగదు అందజేశారు. కార్యాక్రమంలో నాయకులు సూర్యమోహన్, గోల్ల కృష్ణయ్య, వీరన్న, వీనితమ్మ, గొల్ల రాజు, శివకుమార్, గ్రామస్తులు ఉన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు

జడ్చర్ల టౌన్, జూన్ 1: ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులన్నీ ఈనెల 12వ తేదీలోగా పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు ఆదేశించారు. శనివారం జడ్చర్లలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను సారంగా ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. అదే విధంగా అన్ని పాఠశాలల్లో ఇకో క్లబ్‌లు ఏర్పాటు చే టయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులాదేవి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌పై విక్రయాలు తొలగించాలి

వ్యాపారులతో మాట్లాడుతున్న కమిషనర్ శశిధర్

కోస్గి, జూన్ 1 : పట్టణంలోని రామాలయం చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు గల వాణిజ్య సముదాయాల ఎదుట రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌ను ఆక్రమించి వ్యాపారానికి సంబంధించిన వస్తువులను పెట్టరాదని మున్సిపల్ కమిషనర్ శశిధర్ సూచించారు. శనివారం కోస్గి పట్టణంలో ఆయన పర్యటించి ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేస్తున్న యాజమానులతో ఆయన మట్లాడారు. రోడ్లపై వ్యాపారం చేస్తే తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నారు. ఇకపై ఎవరూ రోడ్లపై వ్యాపారం చేయరాదని హెచ్చరించారు. వినిపించుకోని పక్షంలో చర్యలు తప్పవన్నారు. కార్యక్రయంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలి

ఊట్కూర్, జూన్ 1: మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలని ఎంపీడీవో ధనుంజయగౌడ్ అన్నారు. మండలంలోని బిజ్వారంలో మండల మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ యూనిఫాం తయారీ కేంద్రాన్ని శనివారం సందర్శించారు. యూనిఫాం నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం నిర్మల, మహిళా సమైఖ్య సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
అడ్మిషన్లు ప్రారంభమైనవి
ప్రవేశ ప్రకటన
10వ తరగతి పాసైన విద్యార్థులందరికి సువర్ణ అవకాశం జీవితంలో తొందరగా స్థిరపడాలని ఆలోచనలో ఉన్నది అయితే వెంటనే అడ్మిషన్లకై సంప్రదించండి.

క్రమసంఖ్య	కోర్సులు	అర్హత	కాలపరిమితి	సీట్ల సంఖ్య
1.	MLT మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్	10వ తరగతి	2 సం॥లు	40
2.	ANM MPHW(F) నర్సింగ్	10వ తరగతి	2 సం॥లు	40
3.	E.T. (ITI) ఎలక్ట్రిషియన్	10వ తరగతి	2 సం॥లు	50

స్ఫూర్తి వొకేషనల్ జూనియర్ కళాశాల
జట్ల సుదర్శన్ కుమార్ M.Sc., B.Ed., Correspondent.
న్యూటౌన్, మహబూబ్‌నగర్. సెల్: 9985934137

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జయశ్రీ హైస్కూల్
అప్పటికీ... ఇప్పటికీ...ఎప్పటికీ... SSC లో అగ్రస్థానం 'జయశ్రీ హైస్కూల్' దే ముమ్మాటికీ
10 GPA G. AKHILA
9.8 GPA MOHAMMED NEHAL
9.8 GPA P. PRAVEEN
100% Result
9.7 P.DEEPA, 9.7 N. VISHAL, 9.7 C. SAHASRA, 9.5 A. ANJALI, 9.5 AYESHA SIDDIQA, 9.5 UMAIMA ZAKEER, 9.3 VAMSHI KRISHNA, 9.3 K. SAI CHARAN
రామ్‌నగర్, టి.డి. గుట్ట, మహబూబ్‌నగర్. సెల్ : 9396311398

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
SSC ఫలితాలలో ప్రతి సం॥ 100% ఉత్తీర్ణత సాధిస్తున్న మీ శ్రీ అక్షర
Work hard in Silence let your Success be your Noise
10 M. BHANU PRASAD
9.8 G. Amulya, 9.8 K. Anuvarshitha, 9.8 M. Bhavana, 9.8 P. Poojitha, 9.8 S. Pradeeptha
అడ్మిషన్లు ప్రారంభమైనవి
బస్సు సౌకర్యం కలదు
9.7 K. Bhavani, 9.7 C. Hrudaya, 9.7 M. Sanjana, 9.7 Saziya Begum
SREE AKSHARA HIGH SCHOOL
Recognised by the Govt. of T.S.
NURSERY TO X CLASS ENGLISH MEDIUM
Near SBI Main Branch & Opp. Old Hospital, MAHABUBNAGAR.
Cell : 8500522544, 8328026347, 9618996518

7న ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు

పాలమూర్, జూన్ 1: ఈనెల 7న బీఆర్ అంబేద్కర్ డిగ్రీ మొదటి సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ సత్యనారాయణగౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 773 మంది సైన్స్ విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్‌నెంబర్ 73829 29609ను సంప్రదించాలని కోరారు.

రాజముద్ర మార్పు సరికాదు

కృష్ణ, జూన్ 1: రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మోనేశ్ విమర్శించారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం మారిన ప్రతీసారి రాజముద్ర మార్చడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం పలు హామీలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

మాగనూర్, జూన్ 1: విద్యార్థులను చదువులో తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆదర్శ యూత్ అధ్యక్షుడు ఎం.రాజు అన్నారు. శనివారం మాగనూరు మండలంలోని ఉజ్జెల్లి ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన 22 మంది విద్యార్థులు, తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం జి.అనురాధ, కె.గాయత్రి, ఎ.శృతి, బి.జయశ్రీ, వి.పావని లకు రూ.10వేల ప్రోత్సాహకాన్ని అందజేశారు.

రేపు సైక్లింగ్ పోటీలు

మక్తల్ టౌన్ జూన్ 1: ఈనెల 3న ప్రపంచ సైక్లింగ్ డే ను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు బి.గోపాలం అన్నారు. శనివారం మక్తల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి, కామా విజయకాంతరావు ఆదేశాల మేరకు జిల్లాలోని 14, 16, 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు జిల్లా స్థాయి 10 కిలో మీటర్ల రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తారని, గెలుపొందిన వారిని జూన్ చివరివారంలో కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. జిల్లాలో ఆసక్తి గల విద్యార్థులు తమ ఆధార్‌కార్డుతో సొంత సైకిల్, హెల్మెట్ ధరించి ఈనెల 3న ఉదయం 7 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

ఆర్ఎన్ఆర్ @ రూ.2,733

జడ్చర్ల/నవాబ్‌పేట, జూన్ 1: నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ఆర్ఎన్ఆర్ రూ.2,733 ధర పలికింది. అలాగే బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రూ.2,649 ధర లభించింది. కనిష్ఠంగా రూ.1,901, మధ్యస్తంగా రూ.2,549 ధర పలికింది. అదేవిధంగా 18క్వింటాళ్ల జొన్నలు అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.3,277, మొక్కజొన్న గరిష్ఠంగా రూ.2,374, ఆముదాలు రూ.5,555, ఉలువలు రూ.6,333 ధర పలికింది.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

కోస్గి : మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి రామకృష్ణ

జడ్చర్ల, జూన్ 1: రైతులకు నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు అమ్మితే విత్తన దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి గోపినాథ్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జుగౌడ్ హెచ్చరించారు. శనివారం జడ్చర్లతో పాటు మండలంలోని పెద్దాదిరాలలోని విత్తన దుకాణాలలో వ్యవసాయశాఖ, పోలీసుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని నవిత ట్రేడర్స్, మహీంద్ర ట్రేడర్స్, శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్‌తో పాటు మండలంలోని పెద్దఆదిరాలలోని కనకదుర్గ, అన్నదాత విత్తన దుకాణాల్లో విత్తనాలను తనిఖీచేశారు. అదేవిధంగా హనుమాన్, చందన ట్రేడర్స్‌లలో విత్తనాలకు స్ట్రిప్ టెస్ట్ చేశారు. ఈ టెస్ట్ వలన విత్తన ప్యాకెట్లలో నిషేధిత విత్తనాలు ఉన్నాయా లేదా అనేది తెలుస్తుందని ఏవో గోపినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నకిలీవిత్తనాలు, లూజ్ విత్తనాలు విక్రయించవద్దన్నారు. విత్తనాల పూర్తి వివరాలను బోర్డుపై ఉంచాలని, రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.

నిబంధనలు పాటించాలి..

కోస్గి, జూన్ 1 : డీలర్లు తప్పనిసరిగా రైతులకు విక్రయించిన విత్తనాల వివరాలను రైతు వారీగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ అన్నారు. శనివారం గుండుమాల్ మండల కేంద్రంలో వ్యవసాయ, రెవెన్యూ, ఫర్టిలైజర్స్ యజమానులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీడ్, ఫర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్‌ను ప్రతి రోజు అప్‌డేట్‌లో ఉంచాలన్నారు. రైతులు వ్యవసాయ శాఖ నుంచి ధ్రువీకరణ ఉన్న డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. రసీదు, విత్తన ప్యాకింగ్ బ్యాగ్ తప్పనిసరిగా పంట కాలం ముగిసే వరకు భద్రపర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కోస్గి తాసీల్దార్ శ్రీనివాసులు, గుండుమాల్ తాసీల్దార్ భాస్కర్, ఏస్‌హెచ్‌వో బాలవెంకటరమణ, రైతులు, ఫర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీ..

భూత్పూర్, జూన్ 1 : జిల్లా టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించినట్లు ఏవో మురళీధర్ తెలిపారు. శనివారం న్యూ భారత్ ఫెస్టిసైడ్స్, న్యూ కిసాన్ ఎంటర్‌ప్రైజెస్, సోహెల్ మార్కెటింగ్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సీనయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్

బహుమతులు అందజేస్తున్న అధికారులు, నాయకులు

నవాబ్‌పేట, జూన్ 1: క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందని తాసీల్దార్ నాన్యనాయక్ పేర్కొన్నారు. మండలంలోని గురుకుంటలో నెలరోజులుగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడాశిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగానే గురుకుంటలో నిర్వహించిన వేసవి క్రీడాశిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి తాసీల్దార్ నాన్యనాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలోనే మెరికల్లాంటి క్రీడాకారులు తయారవుతారని వివరించారు. మారుమూలలో క్రీడాశిబిరం నిర్వహించిన జాతీయస్థాయి క్రీడాకారుడు భద్రీనాథ్‌ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. నెలపాటు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, సింగిల్‌విండో చైర్మన్ మాడెమోని నర్సిములు, ఎస్సై అభిషేక్ రెడ్డి, పీడీ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఆలోచన విరమించుకోవాలి

కర్ని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మక్తల్ టౌన్, జూన్ 1: ఆశ కార్యకర్తలకు పరీక్ష నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ గోవిందరాజులు అన్నారు. శనివారం మక్తల్ మండలం కర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్‌కు ఆశ కార్యకర్తలకు చేపట్టే పరీక్షను వెంటనే రద్దు చేసేలా ప్రభుత్వానికి తెలియజేయాలని వినతిపత్రం అందించామన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు గోవిందమ్మ, అమీన్ బేగం, ఇందిరమ్మ, సుజాత లక్ష్మి, సావిత్ర మ్మ, అనిత తదితరులు ఉన్నారు.

మాగనూరులో..

మాగనూర్, జూన్ 1: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశలు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం మాగనూరులో డాక్టర్ నాగజ్యోతికి వినతిపత్రం ఇచ్చినట్లు సీఐటీయూ నాయకుడు ఆంజనేయులు తెలిపారు.

ఆవిర్భావ వేడుకలకు సర్వం సిద్ధం

నారాయణపేటలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్‌హక్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. ఉదయం 8.20గంటలకు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, 9 గంటలకు సమీకృత కలెక్టరేట్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఉపఎన్నికల కౌంటింగ్ ఉన్నందునా కలెక్టర్ రవినాయక్ ఈ కార్యక్రమానికి హాజరుకావడం లేదని పేర్కొన్నారు.

ఏర్పాట్లు పూర్తి..

ఊట్కూర్, జూన్ 1 : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ సంస్థలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలను ముస్తాబు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ధనుంజయగౌడ్, తాసీల్దార్ కార్యాలయం వద్ద తాసీల్దార్ మమత, గ్రామ పంచాయతీల వద్ద ఆయాగ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల వద్ద హెచ్ఎంలు ఏర్పాట్లు చేయించారు. కార్యాలయాలు, పాఠశాలలను రంగురంగుల తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించాలని ఎంపీడీవో ధనుంజయగౌడ్ సూచించారు.

ఊట్కూరు : ఎంపీడీవో కార్యాలయంలో..

కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో..

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), జూన్ 1 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి ముస్తాబయ్యాయి. విద్యుద్దీపాలతో అలంకరించారు.

పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల రిహార్సల్స్..

నారాయణపేట, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని పరేడ్ మైదానంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్‌హక్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసు బలగాలు సెర్మోనియల్ గార్డ్ ఆఫ్ హనర్ రిహార్సల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ పోలీసు బలగాలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్సై శివశంకర్, ఆర్ఐ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, జూన్ 1: ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడులు, రుణ యాప్‌లు తదితర వాటి ద్వారా మోసాలు ఎక్కువయ్యాయని, రుణయాప్‌లను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే మన వ్యక్తిగత సమాచారాన్ని సైబర్ నేరస్తులు తస్కరిస్తారని అన్నారు. షాపింగ్ చేసే సమయంలో లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వరాదన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసులకు సూచించారు.

అమరవీరుల స్తూపం వద్ద నివాళి

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్లటౌన్, జూన్ 1: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని అమరవీరుల స్తూపం వద్ద జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు శనివారం జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, పీఏసీసీఎస్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శంకర్‌నాయక్,ఇంతియాజ్, శ్రీకాంత్, అలీంపాష శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని, అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన వీరులందరికీ నివాళులర్పించినట్లు జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కృషి ఫలితమే అని చెప్పారు.

'దళితులపై దాడులు చేస్తే సహించం'

బాలానగర్, జూన్ 1: దళితులపై దాడులు చేస్తే సహించబోమని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. మండలంలోని మాచారం గ్రామానికి చెందిన సర్వని జగన్‌పై మే 30న అదే గ్రామానికి చెందిన సర్పంచ్, ఆయన అనుచరులు కులం పేరుతో దూషిస్తూ కర్రలు, రాళ్లతో దాడి చేశారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ తాతకు గ్రామంలో 200 గజాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని, సదరు స్థలంలో ఇల్లు కట్టుకోవాలనే ప్రయత్నంలో అక్కడికి వెళ్లి పరిశీలిస్తున్న జగన్‌పై సర్పంచ్ సుప్పరమేశ్, జనార్దన్, రాజేందర్, దేవేందర్, దామోదర్ తదితరులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. ఈ విషయమై శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చోళ్ల వినోద్, యాదయ్య, ఆరేళ్ల యాదయ్య, వెంకటయ్య, విష్ణువర్ధన్, జంగయ్య తదితరులు మాట్లాడుతూ నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జూన్ 1 : చిన్నచింతకుంట మండలం ఫర్దీపూర్‌కు చెందిన జంగం వెంకటన్న అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట రాము ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

దవాఖాన ఖర్చులకు..

దామరగిద్ద, జూన్ 1: మండలంలోని మల్‌రెడ్డిపల్లికి చెందిన భానుప్రసాద్‌కు శనివారం జోగి కుల సంఘం ఆధ్వర్యంలో దవాఖాన ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జోగు కుల సంఘం నాయకులు రాజు మాట్లాడుతూ భానుప్రసాద్‌కు కొన్నిరోజుల క్రితం పాముకాటుకు గురై హైదరాబాద్‌లోని దవాఖానాలో చేరాడు. వైద్యానికి దాదాపు రూ.లక్ష వరకు ఖర్చయింది. విషయం తెలియడంతో జోగు కుల సంఘం ఆధ్వర్యంలో రూ.24,100 ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో మల్లప్ప, సదానందం, శ్రీనివాస్, గోపాల్, చెన్నప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతాన్ని బోధన భాషగా మార్చాలి

ధన్వాడ, జూన్ 1: హిందూ ధర్మ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడే సంస్కృత భాషను ఆరో తరగతి నుంచే బోధన భాషగా మార్చాలని హిందూ ధర్మ పరిరక్షణ సమితి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణచారి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మంపై యువతకు ఆసక్తి తగ్గుతుందన్నారు. హిందీ, ఇంగ్లిష్, తెలుగుతో పాటు సంస్కృత భాషను బోధన భాషగా మరిస్తే విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయన్నారు.

దేశభక్తిని అలవర్చుకోవాలి

భూత్పూర్, జూన్ 1 : దేశభక్తిని అలవర్చుకోవాలని రాష్ట్ర దుర్గా వాహిని సంయోజిత వాణి కోరారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వారం రోజులుగా స్థానిక పంచవటి భవనంలో శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దేశభక్తితో పాటు అమ్మాయిలు ధైర్యంగా ఉండేందుకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దుర్గావాహిని సంయోజితలు సింధూజ, సక్కుబాయి, పద్మశ్రీ, మాధవి, ఝాన్సీ, వీహెచ్‌పీ నాయకులు గంగయ్య, చంద్రయ్య, శ్యాంసుందర్, విజయ్‌కుమార్, నరేందర్, మాతృమండలి సభ్యులు హేమలత, రాజేశ్వరి, భజరంగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

మరికల్, జూన్ 1: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం, పడమటి ఆంజనేయస్వామి, కోట్ల ఆంజనేయస్వామి, కిష్టపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

సనాతన ధర్మం గొప్పతనం చాటిచెప్పాలి

జడ్చర్లటౌన్, జూన్ 1: సనాతన ధర్మం గొప్పతనం గురించి భావితరాలకు చాటిచెప్పాలని ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ అన్నారు. శనివారం జడ్చర్లలోని చంద్రాగార్డెన్‌లో బ్రహ్మశ్రీ సామ వేదం షణ్ముఖ శర్మ ధార్మిక ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మనోహర్, రవీందర్, కృష్ణయ్య, పద్మలీలా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

HOUSE FOR SALE
★Mahaboobnagar, Kamala Nehru Cly. Bayamma Thota, Indp. House 372 Yds. House No. 1-4-130/4/A9, E/F, 2000 Sft. Ph: 9949918256, 9440295825.
NT-327835

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-AII

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794